ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 25.08.2026 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు నుండి కెనడా, అమెరికాలలో పర్యటిస్తారు.

2. దేశంలో అక్రమ చొరబాట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని భద్రతా ఏజెన్సీలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారు.

3. గోధుమ పిండి సంబంధిత ఉత్పత్తులపై ఎగుమతి ఆంక్షలను ప్రభుత్వం ఎత్తివేసింది.

4. ఛత్తీస్‌గఢ్, బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

------------------------------

**SITHARAMAN - US CANADA VISIT**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రోజు నుండి కెనడా, అమెరికాలలో పర్యటిస్తారు. ఉభయ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడం, పెట్టుబడులను ప్రోత్సహించడం ప్రపంచ ఆర్థిక ప్రాధాన్యతలపై సహకారాన్ని పెంపొందించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. టొరంటోలో జరిగే పర్యటనలో భాగంగా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కెనడా ఆర్థిక మంత్రి ఫ్రాంకోయిస్-ఫిలిప్ షాంపైన్‌తో కలిసి ప్రారంభ ఆర్థిక సంభాషణలో పాల్గొంటారు. స్థూల ఆర్థిక పరిణామాలు, ఆర్థిక రంగ సహకారం,

ద్వైపాక్షిక పెట్టుబడి అవకాశాలపై ఇరు దేశాలు అభిప్రాయాలను పంచుకోవడానికి ఈ చర్చ వేదిక ఉపయోగపడుతుంది. ప్రముఖ సంస్థల సీఈఓలు, అధ్యక్షులు, సీనియర్ ప్రతినిధులతో జరిగే పెట్టుబడి రౌండ్ టేబుల్ సమావేశంలో కూడా నిర్మలా సీతారామన్ పాల్గొంటారు.

**NSD**

---------------------------
**AMIT SHAH - NSSC**

దేశంలోకి అక్రమ చొరబాట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని భద్రతా ఏజెన్సీలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారు. న్యూఢిల్లీలో 9వ జాతీయ భద్రతా వ్యూహాల సదస్సు-2026 ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఆయన.... వివిధ జాతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు SOP లను రూపొందించడానికి మల్టీ-ఏజెన్సీ సెంటర్ వేదికలపై అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఆధారంగా విశ్లేషించాలని ఆదేశించారు. ఉగ్రవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, హోంమంత్రిత్వ శాఖకు చెందిన 'ప్రహార్' పథకం అమలు కోసం శిక్షణ ఇవ్వడం, పరారీలో ఉన్న నిందితులను వెనక్కి రప్పించి విచారణను వేగవంతం చేయాలని చెప్పారు. ఈ సదస్సు మొదటి రోజున, ఉగ్రవాద వ్యతిరేక సవాళ్లకు ప్రతిస్పందన, మల్టీ-ఏజెన్సీ సెంటర్ ద్వారా ఇంటెలిజెన్స్ సమ్మేళనం, విశ్లేషణ, కార్యాచరణ, మాదకద్రవ్యాల నియంత్రణపై విజన్ డాక్యుమెంట్, అక్రమ వలసదారుల గుర్తింపు, బహిష్కరణ, సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి విధాన రూపకల్పన, పాకిస్తాన్ సాగిస్తున్న ప్రాక్సీ యుద్ధం వంటి జాతీయ భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు.

**NSD**

---------------------------
**FUR REV EVE JAISHANKAR-RUSSIA VISIT**

భారత్-రష్యాల మధ్య ఆర్థిక సహకారం, వాణిజ్యం, ఇంధన రంగాలలో భాగస్వామ్యం మరింత బలపడుతోందని విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ అన్నారు. క్రెమ్లిన్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో జైశంకర్ సమావేశమయ్యారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సహకారం, రాబోయే ఉన్నత స్థాయి శిఖరాగ్ర సమావేశాల ఏర్పాట్లపై వారు ప్రత్యేకంగా దృష్టి సారించారు. తమ సమావేశం సానుకూలంగా ముగిసిందని డా. జైశంకర్ తెలిపారు. బిష్కెక్‌లో జరిగే SCO శిఖరాగ్ర సమావేశంలో రష్యా అధ్యక్షుడిని కలిసేందుకు, బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు కోసం ఆయనను భారత్‌కు స్వాగతించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు విదేశాంగ మంత్రి తెలిపారు.

**S/B DR JAISHANKAR**

**NSD**

---------------------------

**JOSHI UGC AICTE**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి నిన్న విశ్వవిద్యాలయ నిధుల సంఘం UGC, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యా సంస్థలను బలోపేతం చేయడానికి - మారుతున్న ప్రాధాన్యతలు, వ్యూహాలపై చర్చించారు. విద్యా సంస్థల క్రీడల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించడం, యువతలో క్రీడా ప్రతిభను పెంపొందించడంపై దృష్టి సారించి 'ఖేలో భారత్' గురించి చర్చించినట్లు జోషి సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు.

**NSD**

---------------------------

**NADDA-CHEMICALS**

దేశంలో రసాయన రంగం 2040 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల లక్ష్యాన్ని చేరుకోవాలని రసాయన, ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఉన్నత

స్థాయి సీఈఓ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అడ్డంకులను గుర్తించి, సూచనలను కాలపరిమితితో కూడిన చర్యలుగా మార్చడమే లక్ష్యంగా పరిశ్రమలతో నిరంతరం, వ్యవస్థీకృత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. దీనికి నిరంతర పెట్టుబడులు, సాంకేతిక అభివృద్ధి, బలమైన దేశీయ తయారీ సామర్థ్యాలు అవసరమని పేర్కొన్నారు. పెట్టుబడులు, ఆవిష్కరణలు, సుస్థిరత, దీర్ఘకాలిక వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రసాయన, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ మాట్లాడుతూ.. రసాయన, పెట్రోకెమికల్ రంగంతో సహా అన్ని రంగాలలో తయారీని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక సంస్కరణలు తెచ్చిందని, భవ్య రసాయన్, బొగ్గు గ్యాసిఫికేషన్, రేర్ ఎర్త్ కారిడార్లు, క్రిటికల్ మినరల్ మిషన్ వంటి పథకాలను, అలాగే పన్ను సంస్కరణలు, కార్మిక సంస్కరణలను ప్రారంభించిందని పేర్కొన్నారు. కేవలం నియంత్రణలకే పరిమితం కాకుండా చురుకైన వృద్ధి భాగస్వామిగా మారుతూ, పరిపాలనా భారాలను తగ్గించి, పెట్టుబడుల దీర్ఘకాలిక మనుగడకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పరిశ్రమకు హామీ ఇచ్చారు.

**NSD**

---------------------------

**GOVT- FLOUR**

గోధుమ పిండి సంబంధిత ఉత్పత్తులపై ఎగుమతి ఆంక్షలను ప్రభుత్వం ఎత్తివేసింది. దీంతో ఆటా, మైదా, రవ్వ, ఇతర గోధుమ ఆధారిత ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయడానికి మార్గం సుగమమైంది. గోధుమ పిండి, సంబంధిత ఉత్పత్తుల ఎగుమతి విధానాన్ని ప్రభుత్వం తక్షణమే అమల్లోకి వచ్చేలా విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఆదేశాలు జారీ చేసింది.

**NSD**

---------------------------

**REV. SCINDIA-DAK SEWA**

దేశ ప్రజలకు తపాలా శాఖ సేవలను మరింత సులభంగా, అందుబాటులోకి తీసుకురావడానికి 'డాక్ సేవా యాప్' 'డాక్ మిత్ర యాప్ లను కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా న్యూఢిల్లీలో ప్రారంభించారు. అలాగే పది రాష్ట్రాల్లోని పునరుద్ధరించిన 14 పోస్టాఫీసు భవనాలను సింధియా ప్రారంభించారు. డాక్ మిత్ర యాప్' ద్వారా గ్రామీణ డాక్ సేవకులు డిజిటల్‌గా సాధికారత సాధించి, తమ పనులను మరింత సులభంగా, వేగంగా నిర్వహించవచ్చు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింధియా... 2026-27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో తపాల సంస్థ నాలుగు వేల కోట్ల రూపాయలకు పైగా రాబడిని ఆర్జించిందని తెలిపారు. 2025-26 సంబంధిత త్రైమాసికంతో పోలిస్తే ఇది 22 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసిందన్నారు.

**NSD**

---------------------------

**REV. WEATHER IMD - DAY**

ఛత్తీస్‌గఢ్, బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు - మూడు రోజులలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, కేరళ, మాహె, మధ్య మహారాష్ట్ర ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా ఐఎండీ హెచ్చరించింది. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, తెలంగాణ, ఉత్తరాఖండ్, విదర్భ, ఈశాన్య ప్రాంతాలలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉండే అవకాశం ఉందని పేర్కొంది. గురువారం వరకు అండమాన్ నికోబార్ దీవులు, కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడాన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**SHUKLA** **MP-I** **25.08.2026**

**SITHARAMAN - US CANADA VISIT**

Union Finance Minister Nirmala Sitharaman will undertake an official visit to Canada and the United States beginning today. The Finance Ministry said the focus of the visit will be on strengthening bilateral economic and financial partnerships, deepening investment linkages and advancing cooperation on shared global economic priorities.

During her visit to Toronto, Ms Sitharaman will participate in the inaugural Economic and Financial Dialogue with her Canadian counterpart François-Philippe Champagne. The dialogue will provide an important platform for both sides to exchange views on macroeconomic developments, financial sector cooperation, bilateral investment opportunities and shared international priorities.

Ms Sitharaman will also participate in an Investment Roundtable with leading CEOs, Presidents and senior representatives. The interaction will seek to facilitate greater business-to-business linkages, identify investment opportunities and promote long-term commercial partnerships between India and Canada, including opportunities in GIFT City-IFSC.

**CB/SAKLEN/0438**

**SHUIKLA MP-I 25.08.2026**

**GOVT- FLOUR**

The government has lifted export restrictions on wheat flour and related products, opening the way for overseas shipments of atta, maida, semolina and other wheat-based products. According to the notification issued by the Directorate General of Foreign Trade (DGFT), the government has amended the export policy for wheat flour and related products, with immediate effect. In a separate notification issued by DGFT, the government has also changed the export policy for specified wheat and durum wheat categories from prohibited to free.

**CB/SHIVANG/DIPENDRA/0431**

**SHUKLA MP-I 25.08.2026**

**JOSHI UGC AICTE**

Union Education Minister Pralhad Joshi discussed evolving priorities and strategies for strengthening higher education institutions with officials of the University Grants Commission (UGC) and the All India Council for Technical Education (AICTE) during a virtual meeting yesterday. In a social media post, Mr. Joshi stated that the discussion also covered Khelo Bharat, with a focus on promoting sports in educational institutions, encouraging wider student participation, and nurturing sporting talent among the youth.

**CB/ANUPAM MISHRA/0418**

**SHUKLA MP-I**
**25.08.2026**
**AMIT SHAH - NSSC**

Union Home Minister Amit Shah has directed all agencies to take strict measures against infiltration. Inaugurating the 9th National Security Strategies Conference-2026 in New Delhi, Mr. Shah directed that an AI-based analysis of information available on Multi-Agency Centre (MAC) platforms should be done to create SOPs to counter various national security challenges. To effectively tackle terrorism and radicalisation, Mr. Shah emphasised training for implementation of the Home Ministry's PRAHAAR scheme, expediting trials by bringing back fugitives and utilising trial in absentia provisions, and undertaking a comprehensive and integrated approach while investigating UAPA cases.

On the first day of the Conference, discussions focused on critical aspects of national security,including response to counter-terrorism challenges, fusion, analysis, and operationalisation of intelligence through the Multi-Agency Centre (MAC), a vision document on narcotics control, detection and deportation of illegal migrants, a policy framework to combat cybercrime, and proxy warfare by Pakistan.

Prior to the inauguration, Mr Shah paid homage at the Martyrs' Column by laying a wreath in remembrance of the brave personnel of the Intelligence Bureau who made the ultimate sacrifice in the line of duty to safeguard national security and integrity.

The two-day conference is being held in a hybrid format and is being attended by over 850 participants from across the country. Ministers of State for Home Affairs, Union Home Secretary, Deputy National Security Advisors, Heads of Central Armed Police Forces, and Central Police Organisations attended the conference in Delhi. DGsP of States and UTs, young police officers working at the cutting-edge level, and domain experts

from specialised fields joined the conference through virtual mode.

On the second day today, the Conference will focus on the threat landscape from sub-aerial systems and formulating countermeasures, securing the blue economy, information warfare and its implications on national security, and the need for a biosecurity framework.

Pursuant to the directions of Prime Minister Narendra Modi, the conference is being held every year in a hybrid format since 2021, with the objective of finding solutions to major national security challenges using the extensive experience of cutting-edge officers working at the grassroots level in collaboration with domain experts.

**CB/ANUPAM/0354**

**SANJIO EP-I 24-08-2026**

**REV. SCINDIA-DAK SEWA**

Union Minister for Communications Jyotiraditya M Scindia today launched the revamped Dak Sewa App and Dak MITRA App at a function in New Delhi. Mr Scindia also inaugurated the renovated Buildings of 14 Post Offices located in ten States. The initiatives mark another step towards a more modern, accessible and citizen-centric era of India Post. The Dak Sewa App will make the services of Department of Posts simpler and more accebile to the citizens of the country, while the Dak MITRA App aims to make Gramin Dak Sewaks digitally empowered to perform their works in a simpler and faster way. Speaking on the revenue of India Post, Mr Scidnia highlighted that it has recorded over four thousand crore rupees revenue during the first Quarter of financial year 2026-27, registering 22 percent year-on-year growth over the corresponding quarter of 2025-26. He said, the milestone reflects the Department's sustained efforts towards modernization, business transformation and customer-centric service delivery under the vision of Prime Minister Narendra Modi for a digitally empowered and future-ready postal network. Mr Scindia said that there are 40 crore Post Office Savings Accounts in the country with deposits worth of 24 lakh crore rupees. He also informed that around four crore Sukanya Samriddhi Accounts operations are having deposits of 2.5 lakh crore rupees.

**(Byte- JYOTIRADITYA SCINDIA)**

**ANAND/2053**

**SANJIO EP-I**
**24.08.2026**
**NADDA-CHEMICALS**

Chemicals and Fertilizers Minister Jagat Prakash Nadda has emphasised that the Chemical sector has to touch one trillion dollar vision by 2040 in the country. Addressing a high-level CEO Roundtable today in New Delhi, Mr Nadda said, the Government is committed to establishing a continuous and institutionalised dialogue mechanism with industry, with the objective of identifying impediments and translating suggestions into time-bound action. He said, It will require sustained investment, technology development, stronger domestic manufacturing capabilities. The Minister stated that under the visionary leadership of Prime Minister Narendra Modi, the Government continues to focus on creating an enabling ecosystem for investment, innovation, sustainability and long-term growth. He also assured that issues raised by the industry are duly noted and shall be suitably taken up relevant stakeholder Ministries.

In her address, Minister of State of Chemicals and Fertilizers Anupriya Patel mentioned that Government has brought many reforms and launched schemes to promote manufacturing across the sectors including Chemical and Petrochemical sector such as Bhavya Rasayan, Coal Gasification, Rare Earth Corridors, Critical Mineral Mission, reforms including Tax reforms, Labour reforms. She assured that industry that the Government is committed to transition from a regulatory facilitator to an active growth partner, reducing administrative burden and ensuring the long-term viability of investments.

Stressing the importance of government and industry partnership, Secretary Chemicals and Petrochemicals Tejveer Singh stated that the Chemicals sector offers major opportunities across given the expanding domestic demand across key downstream sectors. He emphasized the Department's commitment to collaborating closely with industry leaders to shape future policy interventions.

Speaking on the occasion, MD and CEO, Invest India Nivruti Rai, mentioned that India is well positioned to emerge as a preferred global destination for chemicals manufacturing, supported by its large domestic market, skilled talent, improving infrastructure and ongoing reforms.

**<><>ANUPAM/2034**

**SANJIO EP-II 24-08-2026**
**NEW EVE JAISHANKAR-RUSSIA VISIT**

External Affairs Minister Dr. S. Jaishankar called on Russian President Vladimir Putin at Kremlin today. Indian Ambassador to Russia Vinay Kumar and Joint Secretary (ERS) Mayank Singh were also part of the delegation. The two leaders discussed ways to strengthen India-Russia ties and expand cooperation across key sectors. The meeting focused on bilateral trade, economic cooperation, and preparations for upcoming high-level summits.

Speaking at the meeting, Dr S Jaishankar highlighted the strong and growing India-Russia partnership, particularly in the areas of economic cooperation, trade and energy. He conveyed Prime Minister Narendra Modi's greetings and handed over a personal message from Mr Modi. Dr Jaishankar said, the two sides held a meeting of the Intergovernmental Commission earlier in the day and described the outcome as positive. He said, ties between India and Russia have grown significantly across several sectors, including trade, energy, fertilizers and nuclear cooperation.

The External Affairs Minister also said Prime Minister Narendra Modi looks forward to meeting the Russian President at the SCO Summit in Bishkek and welcoming him to India for the BRICS Summit. He added that the two leaders are expected to hold their annual summit at a mutually convenient time.

**(S/B DR JAISHANKAR)**

**SWATI/ANI/PTI/NET/2031**